క్లుప్తంగా

నేడు ఇడమకల్లులో పర్యటించనున్న ఎమ్మెల్యే

కొమరోలు: గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు శనివారం ఇడమకల్లు గ్రామ సచివాలయం పరిధిలో పర్యటిస్తున్నట్లు జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు తెలిపారు. ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఉదయం 10 గంటల నుంచి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకుంటారు. అనంతరం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఏపీపీకి వైఎస్సార్ సీపీ నేతల సన్మానం



ఏపీపీని అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం టౌన్: స్థానిక జిల్లా ఆరో అదనపు కోర్టులో ఏపీపీగా నియమితులైన ఆర్.బాలునాయక్‌ను శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు సన్మానించి, అభినందించారు. 11వ వార్డు ఇన్చార్జి ఉత్తమ కుమార్, కౌన్సిలర్ డి.కరిముల్లా, ఏఎంసీ డైరెక్టర్ సతీష్, సురేష్, గిరి, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

బోరు నిర్మాణానికి శంకుస్థాపన



బోర్‌వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విశాల్

పుల్లలచెరువు: మండలంలోని ఉమ్మడివరంలో అమ్మ వారి ఆలయం వద్ద మంచి నీటి బోరు నిర్మాణానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు, జార్జి విద్యాసంస్థల డైరెక్టర్ ఆదిమూలపు విశాల్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ లాజర్, సర్పంచ్ పిచ్చమ్మ, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రోశిరెడ్డి, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి పాల్గొన్నారు. మంత్రి సురేష్ నేతృత్వంలో మండలంలోని తెల్లగట్లలో కూడా మంచినీటి బోరు వేసి దాహార్తి తీర్చినందుకు మంత్రికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య, నాయకుడు ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ట



ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టిస్తున్న భక్తులు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని గణేష్ నగర్ విజయ గణపతి దేవస్థానంలో విజయ గణపతి ధ్వజ స్తంభ, శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ అర్చకులు రాంప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వేదస్వస్తి, గ్రామ ప్రదక్షిణం, ఆలయ యాగశాల సంస్కారాలు అఖండ స్థాపన, విఘ్నేశ్వర పూజలు చేశారు. మండలాని చెందిన ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న గ్రామానికి సంబంధించిన బంధువులు కార్యక్రమానికి హాజరు కావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. శ్రీశోభకృత్ నామ సంవత్సర శైశాఖ శుద్ద పౌర్ణమి స్వాతి నక్షత్ర యుక్త మిధున లగ్న, శుభ పుష్కరాంశమున యంత్ర శిలువ ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సిద్ధాంతుల ఆధ్వర్యంలో ఉదయం కళాన్యాస హోమం, యంత్ర స్థాపన, శిలా స్థాపన, అలంకారం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజ స్తంభ ప్రతిష్టను వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. అనంతరం బుద్ధి సమేత విఘ్నేశ్వర కల్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామంలో భారీగా అన్నదానం చేశారు.

గృహ ప్రవేశానికి హాజరైన బూచేపల్లి

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లిలో మాజీ సర్పంచ్ కర్నాటి సునీతా ప్రసన్నాంజనేయరెడ్డి గృహ ప్రవేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శుక్రవారం హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పూలు చల్లుతూ వారికి ఘన స్వాగతం పలికారు. వారి వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మార్కాపురం డీఎస్పీ

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీగా వీరరాఘవరెడ్డి శుక్రవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీగా పనిచేస్తున్న మార్కాపురానికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన డాక్టర్ ఎం.కిషోర్‌కుమార్ అమలాపురం డీఎస్పీగా బదిలీ అయ్యారు. నూతన డీఎస్పీ వీరరాఘవరెడ్డి స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆయనను మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు సీఐలు భీమానాయక్, మారుతీకృష్ణ, ఫిరోజ్, ఎస్సైలు సుమన్, సువర్ణ, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ముండ్లమూరు: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 9వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీలు 75 రూపాయలు, మిగిలిన వారికి 150 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జూన్ 11వ తేదీన ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు.

ఎమ్మార్సీకి చేరిన పుస్తకాలు

పుల్లలచెరువు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీకి పుస్తకాలు వచ్చినట్లు ఎంఈవో శామ్యూల్ జాన్ శుక్రవారం తెలిపారు. అన్ని పాఠశాలలకు కలిపి స్పెల్-1కి 24,958 పుస్తకాలు వచ్చాయని, మొత్తం 45,582 పుస్తకాలు రావాల్సి ఉందని చెప్పారు. వచ్చిన పుస్తకాలు తరగతుల వారీగా గ్రేడింగ్ చేసి త్వరలోనే అన్ని పాఠశాలలకు పంపుతామని ఎంఈవో తెలిపారు.

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

అర్ధవీడు (కంభం): నాడు-నేడు పథకం ద్వారా దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారిపోతున్నాయని కాకర్ల సర్పంచ్ రంగమ్మ తెలిపారు. కాకర్ల ప్రాథమిక పాఠశాలలో రెండో విడత నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రూ.39 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. మండల విద్యాశాఖాధికారి అజీమ్ బాషా, ఎంపీటీసీ సభ్యురాలు గౌరి, పీఏసీ చైర్మన్ దీప కల్పన, ప్రధానోపాధ్యాయుడు గోపాల్, రంగనాయకులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఫజల్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి చేయూత

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పీఆర్ కాలనీ సంజీవని వృద్ధాశ్రమానికి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మార్కాపురం రాంభూపాల్‌రెడ్డి శుక్రవారం ఫ్యాన్లు, మంచాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ మాట్లాడుతూ భారత ప్రధాని ప్రశంసలు పొందిన రాంభూపాల్‌రెడ్డి వృద్ధాశ్రమంలోని అనాథలకు ఉపయోగపడే వస్తువులు అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. మంచి మనస్సుతో రాంభూపాల్‌రెడ్డి ఆశ్రమానికి సాయం చేశారని కొనియాడారు. బీజేపీ నాయకులు పుల్లయ్య ఉన్నారు.

వైవీని కలిసిన మంత్రి సురేష్ దంపతులు



వైవీకి శుభాకాంక్షలు చెప్తున్న మంత్రి సురేష్ దంపతులు

యర్రగొండపాలెం: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఆయన సతీమణి విజయలక్ష్మి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన వైవీ జన్మదిన వేడుకల్లో మంత్రి పలు కారణాలతో హాజరు కాలేకపోయారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు తాడేపల్లిలోని టీటీడీ చైర్మన్ గృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారిణికి ఎమ్మెల్యే అభినందన



ఇన్విటేషన్‌ను ఎమ్మెల్యే కేపీకి చూపుతున్న శ్యామలాదేవి

మార్కాపురం:దక్షిణ కొరియాలో ఈ నెల 12 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటున్న మార్కాపురం జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డోలా శ్యామలాదేవిని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అభినందించారు. తనకు దక్కిన పతకాలు, ఆహ్వాన పత్రాన్ని ఆమె ఎమ్మెల్యేకు చూపించారు. పోటీల్లో గెలుపొంది దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. శ్యామలాదేవి దక్షిణ కొరియాలోని జీయోన్ బక్ వరల్డ్ స్టేడియంలో 100, 400 మీటర్ల హార్డిల్స్, ట్రిపుల్ జంప్‌లో పాల్గొంటున్నారు. ఎస్టీ యూఏపీ రాష్ట్ర బైలా కమిటీ కన్వీనర్ మండ్ల రామాంజనేయులు, కేతగుడిపి సర్పంచ్ దూదేకుల చిన్నమస్తాన్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురం: పట్టణ విద్యుత్ సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు స్థానిక తర్లుపాడు రోడ్డు, విద్యా నగర్, ఎస్సీ, బీసీ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, కొండేపల్లి రోడ్, కంభం రోడ్, కరెంట్ ఆఫీస్ ఏరియా, వేములకోటలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ శియానాయక్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అర్ధవీడు (కంభం): అర్ధవీడు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

తాళ్లూరు: మండలంలోని నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఎస్.వీరబ్రహ్మం తెలిపారు. విద్యుత్ లైన్స్ కింద ఉన్న జంగిల్ క్లియరెన్స్, మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు అసౌకర్యాన్ని గమనించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

తర్లుపాడు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు తర్లుపాడులో విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు ఏఈ హనుమానాయక్ తెలిపారు. నాయుడుపల్లి, మీర్జాపేట, సీతనాగులవరం గ్రామాల్లో కూడా విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

కురిచేడు: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.ప్రకాష్ రావు తెలిపారు. జీలుగలు, జనుములు, పిల్లిపెసరలు రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. కావాల్సిన రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

పోలీసులకు ఎమ్మెల్యే మద్దిశెట్టి అభినందనలు



ఎస్‌ఐను అభినందిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

తాళ్లూరు: జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసులు ప్రత్యేకించి దర్శి నియోజకవర్గంలో జరిగిన భారీ చోరీ కేసులను తక్కువ కాలం వ్యవధిలో పరిష్కరించి ప్రజల సొమ్మును రికవరీ చేసిన పోలీసులను దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ శుక్రవారం అభినందించారు. మాధవరంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే.. తాళ్లూరు, ముండ్లమూరు ఎస్‌ఐలు ప్రేమ్‌కుమార్, సంపత్‌కుమార్‌లను చూసి భారీ కేసును డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, సీఐ రామకోటయ్యతో పాటు మీరూ కష్టపడి త్వరగా ఛేదించారని అభినందించారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. బాధితులకు సొమ్ము త్వరగా అందేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

ఎంపీపీ గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే మద్దిశెట్టి హాజరు

తాళ్లూరు: మండలంలోని మాధవరంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఆయన బావ పాదలకూరి కళ్యాణ్‌ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ హాజరయ్యారు. సత్యనారాయణ స్వామి వ్రతంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, తాళ్లూరు, దర్శి, ముండ్లమూరు ఎంపీపీలు తాటికొండ శ్రీనివాసరావు, జీఎస్ అచ్చయ్య, ఎస్ఎస్ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఐ.వేణుగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు.


భక్తిశ్రద్ధలతో స్వామి వారి గరుడ సేవ



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న కమిటీ సభ్యులు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొండపై లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం ఆలయంలో స్వామి వారి గరుడ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు కూచిపూడి, భరతనాట్యం పోటీలు నిర్వహించారు. భారతీయ సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. పోటీలో గెలుపొందిన చిన్నారులకు కమిటీ సభ్యులు దప్పిలి శ్రీనివాసరెడ్డి, రాముడు, రామాంజి, రంగనాయకులు, శ్రీనులు బహుమతులు అందజేశారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు.

వైభవంగా లక్ష బిల్వార్చన



మూలవిరాట్ వద్ద లక్ష బిల్వార్చన చేస్తున్న అర్చకుడు

త్రిపురాంతకం: వైశాఖ పౌర్ణమి సందర్భంగా శ్రీబాలాత్రిపుర సుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి ఆలయాల్లో శుక్రవారం లక్ష బిల్వార్చన, లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. త్రిపురాంతకం ఆలయాల్లో ప్రత్యేక పూజల సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తజనులు ఆలయాలకు హాజరయ్యారు. అర్చకులు విశ్వనాథాయణశాస్త్రి, ప్రసాదశర్మలు భక్తులచే బిల్వార్చన, పుష్పార్చన ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులకు ఈఓ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులు పౌర్ణమి రాత్రి నిద్ర చేసేందుకు హాజరయ్యారు.